# ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్






**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ జషన్ ఎ సైన్మా.. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ఆటపాటలు, కేరింతల నడుమ ఘనంగా ముగిసింది. దేశ నలుమూలల నుంచి వచ్చిన షార్ట్ ఫిల్మ్స్ లో ఉత్తమమైన వాటికి నిర్వాహకులు బహుమతులు అందించారు. సినీ ప్రముఖుల చేత జరిపిన వర్క్ షాప్, ప్యానెల్ డిస్కషన్ ద్వారా సినీ ఔత్సహికులకు ఫిల్మ్ మేకింగ్ పై అవగాహన కల్పించారు.ఠాగూర్ ఆడిటోరియం వేదికగా జరిగిన ఈ వేడుకలో సౌండ్ డిజైన్ %డ% సింక్ సౌండ్ పై జరిగిన వర్క్ షాప్ లో ఇండీ ఫిల్మ్ మేకర్స్, శీష్ మహల్ ఫేమ్ రోహిత్ – శశి, సౌండ్ డిజైనర్ స్వప్నిక్ రావ్ పాల్గొని నూతన దర్శకులతో తమ అనుభవాలను పంచుకున్నారు. విజువల్స్ తో సమానంగా సౌండ్ కి ప్రాముఖ్యత ఇవ్వాలని శశి సూచించారు. సింక్ సౌండ్ టెక్నిక్ తో సినిమా చేస్తున్నప్పుడు సౌండ్ ని నేరుగా కెమెరాలో కాకుండా సౌండ్ రికార్డర్స్ లో నిక్షిప్తం చేయాలని అన్నారు. నూతన దర్శకులు కాస్ట్యూమ్స్ వంటి వాటికన్నా సౌండ్ మీద ఖర్చు పెట్టాలని రోహిత్ సూచించారు. ఆరంభంలో కనీసం ఒకటి రెండు సినిమాలకు సౌండ్ టెక్నీషియన్స్ తో పని చేస్తే ఎంతో నేర్చుకోవచ్చని, ఎన్నో కొత్త ఐడియాలు వస్తాయని అన్నారు. సింక్ సౌండ్ తో సినిమా చెయ్యడానికి మంచి నటులు ఎంతో ముఖ్యమని, మన దగ్గర నాటకాల సంస్కృతి లేనందువల్ల మంచి నటుల కొరత ఉందని శశి అభిప్రాయపడ్డారు. ఇక %ఒశీశ్రీఎఎ, జూశ్రీబతీఖశ్రీ వంవం% వంటి యాప్ లతో సౌండ్ ని నాణ్యంగా రూపుదిద్దవచ్చని స్వప్నిక్ అన్నారు.

అనంతరం సరిహద్దులను అధిగమించడం –సినిమాల్లో మహిళల పాత్ర అనే అంశంపై జరిగిన ప్యానెల్ డిస్కషన్ లో సౌండ్ ఇంజనీర్ డా. సాజిదా ఖాన్, క్యాస్టింగ్ డైరెక్టర్ పుష్ప భాస్కర్, సినిమాటోగ్రాఫర్ ఉమ పెమ్మసాని పాల్గొన్నారు. ఒక మహిళగా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టడం, అవకాశాలు అందుకొని రాణించడం అంత సులువు కాదని పుష్ప అన్నారు. ముందుగానే ఏదైనా ఆదాయ వనరు పెట్టుకోవాలని సూచించారు. మహిళలతో పని చేసేందుకు మగవారింకా పూర్తి సంసిద్ధంగా లేరని అన్నారు. ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టేందుకు ఇదే సరైన సమయమని, నిర్మాతలు ఇప్పుడు స్త్రీ పురుష బేధం లేకుండా ప్రతిభ ఆధారంగా అవకాశాలు ఇస్తున్నారని ఉమ చెప్పారు. పనిని ఒక ప్రొఫెషనల్ గానే చేయాలని, తాను ఒక మహిళ అని మనసులోంచి తీసేయాలని సాజిదా సూచించారు.

ఆ తర్వాత తెలంగాణ భాష, సాంస్కృతిక విభాగం నుంచి పలువురి కళాకారుల పేరిణి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఆటపాటలు, కవితలతో ప్రేక్షకులని ఉర్రూతలూగించారు.

ఈ కార్యక్రమాల అనంతరం పోటీలో నిలిచిన షార్ట్ ఫిల్మ్స్ ని ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందించారు.

## జూబ్లీ హిల్స్ లో మెల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ప్రారంభం, అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**తెలంగాణ వీణ / ఉప్పల్** జూబ్లీహిల్స్లో మెల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఈఓ సతీష్ వర్మ మెల్బోర్న్ మామ స్థాపించి సృజనాత్మక రంగంలో మరోక కొత్త మలుపుని తీసుకోస్తున్నారు అని ఆయన అన్నారు.

తనదైన శైలితో, సృజనాత్మకతను ఇంకోక మెట్టు ఎక్కిస్తు, కొత్తదనాన్ని పరిచయం చెయ్యాలన్న దృక్పదంతో సీఈఓ సతీష్ వర్మ న్యాయకత్వంలో మెల్బోర్న్ మామ క్రియేటివ్ స్పేస్ ఆఫీస్ హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభం ఐనది అని ఇది ఇండో – ఆస్ట్రేలియన్ చరిత్రలో మరోక మైలు రాయిగా చెప్పుకోవచ్చు .

మొట్టమొదట 2017లో, మెల్బోర్న్ లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు చేయుతనివ్వటానికి ప్రారంభించబడింది. క్రమక్రమంగా పరిచయాలు పెంచుకుంటూ, కలిసికట్టుగా పనిచేస్తూ, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, "మేము" అనే పద్ధతిలో కాకుండా "మనము" అనే తీరులో అందరితో కలుపుగోలుగా పైకి ఎదుగుతూ వచ్చింది.ముఖ్యంగా రకరకాల రంగాల నుంచి వచ్చే కళాకారులకు, రచయితలకు మరియు వ్యవస్థాపకులకు, వారి విజయానికి తోడుపడటానికి మెల్బోర్న్ మామ ప్రారంభించారు. కలిసికట్టుగా కృషి చేసి, అందరికీ చేయూతనిస్తూ ఒక మిలియన్ – డాలర్ సంస్థల దిశలోఎదగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుంది , ప్రతి ఒక్కరి కళలను సకారం చేసే మార్గంలో ప్రయాణం చేస్తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బోసాని పవన్ స్కయ్ ఆనంద్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అద్యక్షులుగా రాజేందర్



**తెలంగాణ వీణ/అచ్చంపేట,** అచ్చంపేట బార్ అసోసియేషన్ అద్యక్షులుగా గంగాపురం రాజేందర్ ఎన్నికయ్యాడు. అచ్చంపేట పట్టణంలోని బార్ అసోసియేసన్ కార్యాలయం లో గురు వారం నిర్వహించిన ఎన్నికలలో అద్యక్షునిగా రాజేందర్ ను ఎన్నుకున్నారు. మొత్తం 22 మంది న్యాయ వాదులు ఎన్నికలలో పాల్గొనగా 21 ఓట్లు రాజేందర్ కు రాగా , రామోహన్ రావుకు ఒక్క ఓటు వచ్చింది. దీంతో రాజేందర్ విజయం సాదించాడు. ఉపాద్యక్షుడిగా సుదాకర్, ప్రధాన కార్యదర్శిగా కౌసర్, కల్చరల్ సెక్రేటరీగా మల్లయ్యలను ఎన్నుకున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్



**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌడు తండా గ్రామంలో గురువారం గుగులోతు రమేష్ ఆశల దంపతుల కుమారుని యొక్క వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ఆయనతో పాటు ఈ వేడుకల్లో పాల్గొన్నా వారు కొంద్రు శంకర్ సిలువేరు భద్రయ్య బోల్లం విఠల్ శ్రీమంతుల రాజు సంతోష్ శ్రీనాథ్ తదితరులు ఉన్నారు

## ఆకాశవాణిలో సుజాత సేవలు అభినందనీయం

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ఆకాశవాణిలో ఇంజనీయర్ గా సుజాత అందించిన సేవలు అభినందనీయమని పలువురు ఆల్ ఇండియా రేడియో అధికారులు ప్రశంసించారు. కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో సీనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పదవి విరమణ చేస్తున్న ఆర్.సుజాతకు గురువారం ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం పాటు ఆల్ ఇండియా రేడియోలో ఇంజనీరింగ్




భాగంలో పలు ప్రాంతాల్లో పనిచేసి కొత్తగూడెంలో రిటైర్మెంట్ అవుతున్నారని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సుజాత అందించిన సేవలు మరువలేనివని అన్నారు. సాంకేతి కంగాఎలాంటి సమస్య ఎదురైన వెంటనే పరిష్కారం చూపించే వారిని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి అధికారులు బైరి శ్రీనివాసన్, ఇంజనీరింగ్ అధికారులు ఎన్ ఎస్ ఎన్.రెడ్డి, పి.ప్రభాకర్ రావు, ఎం.బాబు సింగ్, పి.ఆనందరావు, ఎం.సుమన్, పి.సుదర్శన్, బి.సుగ్రీవ, ఎం.కోటేశ్వరరావు, డి.విజయ్ కుమార్, కొలిపాక శంకరరావు, బొల్లవరపు ప్రసాద్, శనగ స్వామి, నరసయ్య, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన



**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..** శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి రాగిడిలక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి లక్ష్మారెడ్డి పర్యటించారు. కాలనీలలో తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరారు. తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా బి.ఆర్.ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటరీ అభ్యర్థి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి లోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రశ్నిస్తూ ,ప్రశ్నించడం కోసం మన బిఆర్ఎస్ ఎంపీ ఉండాలని అందుకోసం బిఆర్ఎస్ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నంది కంటి శ్రీధర్ కార్పొరేటర్ మురుగేష్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ నేతలు బద్దం పరశురాం రెడ్డి రావుల అంజయ్య జేపీసీ వెంకన్న రాము యాదవ్ నవీన్ యాదవ్ మల్లేష్ యాదవ్, ఖలీల్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ రామనవమి అన్న ప్రసాదాలకు విరాళ మందించిన అనిల్ రెడ్డి



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో, అన్న సమారాధన కోసం రూపాయలు 45 వేలు అందించిన ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షులు అనిల్ రెడ్డి, కూకట్ పల్లి ఆల్విన్ కాలని డివిజన్ ,ఎల్లమ్మ బండ లోని దత్తాత్రేయ కాలని సాయిబాబా టెంపుల్ లో ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామనవమి రోజున నిర్వహించనున్న, సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపిన అనిల్ రెడ్డి ,ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం రోజున నిర్వహించే ఆన్నదానం కు తన వంతు సహాయంగా 45 వేల రూపాయల నగదు అందిస్తున్నట్టుగా తెలిపారు,ఈ కార్యక్రమంలో జగదీష్,సత్యనారాయణ, అరవింద్,ఆదర్శ్, కన్న, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కాలనీలలో పర్యటన



**తెలంగాణ వీణ / ఉప్పల్** బుధవారం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా చిలుక నగర్ డివిజన్ బ్యాంక్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి విజ్ఞాపన మేరకు డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కాలనీలో అసోసియేషన్ వారు తెలియజేసిన, చూపించిన వివిధ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఇందులో ముఖ్యంగా పలు ఇంటి యజమానులు నీటిని వృధా చేస్తూ వాహనాలను ప్రాంగణాలను శుభ్రం చేసుకోవడంలో భాగంగా నీటిని రోడ్లపై వృధాగా వదిలి వేస్తున్నట్లు తెలియజేశారు, ధర్మపురి కాలనీ జివిపి పాయింట్ను తొలగించే చర్యలు చేపట్టాలని కాలనీ వారు కోరినారు అదేవిధంగా డ్రైనేజీ సమస్యను కూడా డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు అనంతరం హబ్సిగూడ డివిజన్ లో నందనవనం కాలనీలో ఒక అపార్ట్మెంట్ వారు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించారు ఇట్టి విషయమై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చిస్తానని పరిష్కార విషయము చూస్తామని తెలియజేశారు. ఈ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ లో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో పాటు హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం సెక్షన్ హెడ్ చందన సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ కాలనీ అసోసియేషన్ వారు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ను కలిసిన లాలాపేట్ కాంగ్రెస్ శ్రేణులు



**తెలంగాణ వీణ/ఓయూ:** తార్నాక డివిజన్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు మాడ శైలే%శీ%దర్ తోపాటు కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ను నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శైలేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేకర్ గౌడ్,అన్వర్, బాబీ, కిషోర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు దానం ను కలిసి కలిశారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పై కేసు నమోదు



**తెలంగాణ వీణ / ఉప్పల్** చెంగిచర్ల ఘటనలో పోలీసు విధులకు ఆటంకం కలిగించారంటూ1) బండి సంజయ్ పై 2) ఏనుగు సుదర్శన్ రెడ్డి పై కేసు నమోదు చేసిన పోలీసులు,నాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు బండి సంజయ్ తోపాటు మరో 9 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు,ముస్లింల దాడిలో గాయపడ్డ బాధిత మహిళలను పరామర్శించేందుకు నిన్న చెంగిచర్లలోని పిట్టలబస్తీలో వెళ్లిన బండి సంజయ్,అనుమతి లేదని చెప్పినా బారికేడ్లను తోసుకుంటూ పోలీసులను తొక్కుకుంటూ గాయపర్చి వెళ్లారని ఫిర్యాదు చేసిన సీఐ నందీశ్వర్ రెడ్డి,సీఐ నందీశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు బండి సంజయ్ పై కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు,

